క్లుప్తంగా

బతుకమ్మ పండుగ ఏర్పాట్ల పరిశీలన



ఎల్లారెడ్డిరూరల్(ఎల్లారెడ్డి): ఎల్లారెడ్డి పట్టణం లోని పలు ప్రాంతాల్లో బతుకమ్మ పండగకు సంబంధించిన ఏర్పాట్లను మున్సిపల్ చైర్మెన్ పద్మశ్రీకాంత్ శుక్రవారం పరిశీలించారు. పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, కొచ్చెరువు, పెద్దచెరువు ప్రాంతాల వద్ద జరుగుతున్న బతుకమ్మ పండగకు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయాలని మున్సిపల్ కమీషనర్ శ్రీహరిరాజుకు సూచించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ నీలకంఠం, కాంగ్రెస్ నాయకులు పోచయ్య, శ్రీనివాస్, సుభాష్ అప్ప తదితరులున్నారు.

నేడు ప్రమాణ స్వీకారం

భిక్కనూరు : భిక్కనూరు వ్యవసాయమార్కెట్ కమిటీ పాలకవర్గం ప్రమాణస్వీకారానికి ఈనెల 5వ తేదీ శనివారం నిర్వహిస్తున్నట్లు మార్కెట్ కమిటీ చైర్మన్ రాజు, వైస్ చైర్మన్ స్వామి తెలిపారు. శుక్రవారం మాట్లాడుతూ ప్రభుత్వ సలహాదారు షబ్బీర్‌అలీ, జహీరాబాద్ ఎంపీ సురేశ్ షెట్కార్ హాజరవుతారన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి



తాడ్వాయి(ఎల్లారెడ్డి) : గ్రామాల్లో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మండల ప్రత్యేక అధికారి రాజారాం అన్నారు. తాడ్వాయి మండల కేంద్రంలో శుక్రవారం పలు వార్డుల్లో పర్యటించారు. చెత్తాచెదారం, పిచ్చి మొక్కలను తొలగించి శుభ్రం చేయాలన్నారు. ఎంపీడీవో సయ్యద్ సాజిద్‌అలీ, కార్యదర్శి బాలు, సిబ్బంది పాల్గొన్నారు.

సాగులో మెలకువలు పాటించాలి



తాడ్వాయి(ఎల్లారెడ్డి) : పంటల సాగులో రైతులు మెలకువలు పాటించాలని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ కళాశాల విద్యార్థులు పేర్కొన్నారు. మండలంలోని కృష్ణాజీవాడి శివారులోని రైతు వేదిక కార్యాలయంలో శుక్రవారం పంటలసాగుపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కళాశాలలో చదువుతున్న విద్యార్థులు, రైతులు తదితరులున్నారు.

కొనసాగుతున్న ఫ్యామిలీ డిజిటల్ కార్డుల సర్వే



బాన్సువాడ : తెలంగాణ ఫ్యామిలీ డిజిటల్ కార్డ్ సర్వే శుక్రవారం రెండోరోజు కొనసాగింది. బాన్సువాడ పట్టణంలోని 1వ వార్డులో సర్వే నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి కుటుంబ సభ్యుల పూర్తి వివరాలు, కుటుంబంలో స్త్రీలు, పురుషుల వివరాలు సేకరించారు. మున్సిపల్ ఇన్‌చార్జి కమిషనర్ శ్రీహరిరాజు, అధికారులు మల్లికార్జున్‌రెడ్డి, బాల్‌రాజ్, వార్డు కౌన్సిలర్ అమేర్, సిబ్బంది సతీష్ తదితరులు ఉన్నారు.

నాగిరెడ్డిపేటలో..



నాగిరెడ్డిపేట(ఎల్లారెడ్డి) : తెలంగాణ హెల్త్ డిజిటల్ కార్డు సర్వేను పకడ్బందీగా చేపట్టాలని ఎల్లారెడ్డి ఆర్డీవో మన్నె ప్రభాకర్ సూచించారు. నాగిరెడ్డిపేట మండలంలోని అచ్చాయపల్లిలో రెండోరోజు శుక్రవారం చేపట్టిన సర్వేను ఆయన పరిశీలించారు. నాగిరెడ్డిపేట ఎంపీడీవో ప్రభాకరచారితో పాటు అచ్చాయపల్లి జీపీ కార్యదర్శి వెంకటరాములు తదితరులున్నారు.

రేపు రెండు మండలాల కాంగ్రెస్ పార్టీ సమావేశం

నిజాంసాగర్(జుక్కల్) : నిజాంసాగర్, మహమ్మద నగర్ మండల కేంద్రాల్లో ఆదివారం కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తల సమావేశం నిర్వహిస్తున్నట్లు ఆయా మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు. మల్లికార్జున్, రవీదర్‌రెడ్డిలు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు ముఖ్యఅతిథిగా హాజరవుతున్నారన్నారు.



తాడ్వాయిలో దుర్గా మాత మండపంలో అమ్మవారు



కామారెడ్డి పట్టణంలో అమ్మవారికి విశేష పూజలు నిర్వహిస్తున్న వేదపండితులు ఆంజనేయశర్మ



రాజంపేటలో అమ్మవారికి పూజలు నిర్వహిస్తున్న భక్తులు

దుర్గమ్మకు భక్తితో పూజలు

జిల్లావ్యాప్తంగా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. మండపాల్లో మాతను భక్తిశ్రద్ధలతో పూజిస్తున్నారు.

– సాక్షి నెట్‌వర్క్



బాన్సువాడలో బాలాత్రిపుర సుందరి దేవిగా దర్శనమిస్తున్న అమ్మవారు



తిర్మలాపూర్‌లో పూజలందుకుంటున్న దుర్గామాత



భిక్కనూరులో దుర్గాదేవి మండపంలో కుంకుమ పూజలు చేస్తున్న మహిళలు



నిజాంసాగర్‌లో కుంకుమార్చనలో పాల్గొన్న ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు దంపతులు



సబ్దల్‌పూర్‌లో దుర్గామాత మండపంలో పూజలు



భిక్కనూరులో వాసవి మాత ఆలయంలో..



ఎల్లారెడ్డిలో కన్యకా పరమేశ్వరి ఆలయంలో కుంకుమార్చనలు చేస్తున్న మహిళలు



మద్నూర్‌లో దుర్గామాత మండపంలో పూజలు



గజ్యానాయక్ తండాలో దుర్గాదేవి మాలధారులకు భిక్ష ఏర్పాటు చేసిన భక్తులు

ఉత్సాహంగా బతుకమ్మ సంబురాలు



మున్సిపల్ కార్యాలయంలో బతుకమ్మ ఆడుతున్న చైర్‌పర్సన్, ఉద్యోగులు



లింగంపేట జూనియర్ కళాశాలలో బతుకమ్మ ఆడుతున్న విద్యార్థినులు

కామారెడ్డి టౌన్ : కామారెడ్డి మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం బతుకమ్మ సంబురాలు ఘనంగా జరిపారు. మున్సిపల్ చైర్‌పర్సన్ ఇందుప్రియతో పాటు మహిళా కౌన్సిలర్లు, ఉద్యోగులు తీరొక్క పువ్వులతో బతుకమ్మలను తయారు చేసి కార్యాలయ ఆవరణలో ఉంచి పాటలపై బతుకమ్మ ఆటలు ఆడారు. అనంతరం నీటి తొట్టిలో నిమజ్జనం చేశారు. ఈ క్యాక్రమంలో మున్సిపల్ కమిషనర్ సుజాత, మహిళా కౌన్సిలర్లు, ఉద్యోగులు పాల్గొన్నారు.

లింగంపేటలో..

లింగంపేట(ఎల్లారెడ్డి) : మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శక్రవారం బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినులు రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి భక్తి శ్రద్ధలతో బతుకమ్మ వద్ద ఆడిపాడారు. అనంతరం కళాశాల సమీపంలోని నీటి మడుగుల్లో బతుకమ్మలను నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నరేందర్, అధ్యాపకులు అంజయ్య, శ్రీలత, వాణి, విద్యార్థినులు పాల్గొన్నారు.

సొసైటీలో సభ్యత్వం కల్పించాలి



నిజాంసాగర్(జుక్కల్) : ధరణి పట్టాదారు పాసుబుక్కులు ఉన్న రైతులకు సొసైటీలో సభ్యత్వం కల్పించాలని మహాజన సభలో తీర్మానించారు. శుక్రవారం మహమ్మద్ నగర్ మండల కేంద్రంలోని సొసైటీ గెస్ట్‌హౌస్‌లో గున్కుల్ సొసైటీ చైర్మన్ వాజిద్ అలీ అధ్యక్షతన మహాజన సభ నిర్వహించారు. పాస్‌బుక్కులు ఉన్న రైతులకు సొసైటీ సభ్యత్వం కల్పించి సహకార ఎన్నికల్లో ఓట్లు వేసే అవకాశం ఇవ్వాలన్నారు. రెండు లక్షల వరకు పంట రుణాల ఉన్న రైతులందరికీ రుణమాఫీని వర్తింపచేయాలని రైతులు డిమాండ్ చేశారు. నాయకులు రవీందర్‌రెడ్డి, గంగారెడ్డి, ఆకాశ్ తదితరులున్నారు.

మంచినీటి సిబ్బందికి శిక్షణ

పెద్దకొడప్‌గల్(జుక్కల్): గ్రామ పంచాయతీ మంచి నీటి సిబ్బందికి మిషన్ భగీరథ అధికారులు శిక్షణ ఇచ్చారు. శుక్రవారం మండల కేంద్రంలోని రైతు వేదికల్లో జీపీ పంచాయతీ మంచి నీటి సిబ్బందికి మిషన్ భగీరథ అధికారులు శిక్షణ కల్పించారు. ఈ సందర్భంగా ఏఈ రాచప్ప మాట్లాడుతూ జీపీ మంచినీటి సిబ్బందికి లీకేజీ మరమ్మతులపై తదితర అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి కిషన్, ఎంపీడీవో లక్ష్మీకాంత్, జీపీ నీటి పారుదల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



నేడు సోయా కొనుగోలు కేంద్రం ప్రారంభం

మద్నూర్(జుక్కల్) : మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో శనివారం ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు చేతుల మీదుగా సోయా పంట కొనుగోలు కేంద్రం ప్రారంభం కానుందని సింగిల్ విండో కార్యదర్శి బాబురావ్ ఒక ప్రకటనలో తెలిపారు.

కోతకొచ్చిన సోయా..



మద్నూర్(జుక్కల్) : సోయాబీన్ పంట చేతికి రావడంతో రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. మండలంలో అన్ని గ్రామాల్లో ఎటు చూసినా సోయా పంట కోతలు కొనసాగుతున్నాయి. రైతు కూలీలు, మిషన్ల ద్వారా రైతులు సోయా పంట కల్లాలు చేపడుతున్నారు. ఎకరాకు 8 నుంచి 10 క్వింటాళ్ల దిగుబడి రావడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం మార్కెట్‌లో సోయా పంట క్వింటాల్‌కు రూ. 4,400 నుంచి రూ. 4,600 పలుకుతోంది. ప్రభుత్వ మద్దతు ధర రూ. 4,892 ఉంది.

'జలశక్తి' పనుల పరిశీలన



నాగిరెడ్డిపేట(ఎల్లారెడ్డి) : నాగిరెడ్డిపేట మండలంలోని రాఘవపల్లి గ్రామశివారులో జలశక్తి కార్యక్రమంలో భాగంగా ఇంకుడుగుంత, మైనర్ ఇరిగేషన్ ట్యాంకు, ఫర్క్యులేషన్ ట్యాంకులను శుక్రవారం అడిషనల్ డీఆర్‌డీవో వామన్‌రావు పరిశీలించారు. జలశక్తి ద్వారా చేపట్టిన పనుల వివరాలను స్థానిక ఉపాధిహామీ సిబ్బందిని అడిగి ఆయన తెలుసుకున్నారు. ఫైనాన్స్ మేనేజర్ రాంనారాయణ, ప్లాంటేషన్ సూపరిండెంట్ సురేందర్ తదితరులున్నారు.

పీసీసీ చీఫ్‌కు ఘనస్వాగతం



మహేశ్ కుమార్‌గౌడ్‌ను సన్మానిస్తున్న కాంగ్రెస్ సీనియర్ నేత గంప కృష్ణ



స్వాగతం పలుకుతున్న వడ్డేపల్లి సుభాష్‌రెడ్డి



ర్యాలీని ప్రారంభిస్తున్న ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాల్‌రాజ్

భిక్కనూరు : పీసీసీ చగా నియమితులైన తర్వాత తొలిసారిగా నిజామాబాద్ కు వెళ్తున్న బొమ్మ మహేశ్‌కుమార్ గౌడ్‌ను భిక్కనూరు టోల్‌ప్లాజా వద్ద కాంగ్రెస్ శ్రేణులు శుక్రవారం ఘనస్వాగతం పలికాయి. ప్రభుత్వ సలహాదారు షబ్బీర్‌అలీ, మున్సిపల్‌చైర్‌పర్సన్ ఇందుప్రియ, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు కైలాస్ శ్రీనివాస్‌రావు, యువజనవిభాగం అధ్యక్షుడు ఇలియాస్, రాష్ట్రకార్యదర్శి ఇంద్రకరణ్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు చంద్రకాంత్‌రెడ్డి, కిసాన్‌విభాగం జిల్లా ఉపాధ్యక్షుడు కుంట లింగారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బల్యాల సుదర్శన్, భిక్కనూరు, దోమకొండ మండల కాంగ్రెస్ అధ్యక్షులు బీంరెడ్డి, అనంతరెడ్డి, నేతలు గంప కృష్ణ, గాలిరెడ్డి, తొగరి సుదర్శన్ తదితరులున్నారు.

సదాశివనగర్(ఎల్లారెడ్డి) : మండలంలోని పద్మాజివాడి చౌరస్తా వద్ద పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్‌కు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకుడు వడ్డెపల్లి సుభాష్‌రెడ్డి తన అనుచరులతో కలిసి ఘనస్వాగతం పలికారు. మాజీ సర్పంచ్ బాల్‌రెడ్డి, జైపాల్ రెడ్డి, సంతోష్‌పాటిల్ పాల్గొన్నారు.

బాన్సువాడ : పీసీసీ చీఫ్ బొమ్మ మహేష్‌కుమార్‌గౌడ్ సన్మాన సభకు శుక్రవారం బాన్సువాడ, బీర్కూర్, నస్రుల్లాబాద్ మండలాల నుంచి భారీగా కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు తరలివెళ్లారు. ర్యాలీని బాన్సువాడలో ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాల్‌రాజ్, మాజీ డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్‌రెడ్డి ప్రారంభించారు. సలహాదారు పోచారం శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నేతలు తరలించారు. మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ కార్యకర్తలు తరలించారు.

ఎల్లారెడ్డిరూరల్(ఎల్లారెడ్డి): పీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్‌ను ఎల్లారెడ్డి సొసైటీ వైస్ చైర్మెన్ ప్రశాంత్‌గౌడ్‌తో పాటు గౌడ సంఘం నాయకులు శుక్రవారం ఘణంగా సన్మానించారు.

దోమకొండ : పీసీసీ అధ్యక్షుడిగా ఎన్నికైన మహేశ్ కుమార్‌గౌడ్‌ను శుక్రవారం మండలానికి చెందిన పలువురు నాయకులు సన్మానించారు. సలహాదారు షబ్బీర్‌అలీని సన్మానించారు. దోమకొండ మాజీ జెడ్పీటీసీ తీగల తిర్మల్‌గౌడ్, పార్టీ మండల అధ్యక్షుడు అనంతరెడ్డి తదితరులున్నారు.

విద్యార్థులకు గ్రామీణ వ్యవసాయంపై సదస్సు



అవగాహన కల్పిస్తున్న ప్రతినిధులు

కామారెడ్డి రూరల్ : కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని లింగాపూర్ గ్రామంలో శుక్రవారం రాజేంద్రనగర్‌కు చెందిన ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం విద్యార్థినిలు స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్‌లో వ్యవసాయ విద్యార్థినులు గ్రామీణ వ్యవసాయ కృషి అనుభవ కార్యక్రమంలో(ఆర్ఏడబ్ల్యూఈపీ) భాగంగా గ్రామీణ భాగస్వామ్య విశ్లేషనాత్మక సదస్సు(పీఆర్ఏ) నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాల్తుమ్మెద ఏరువాక కేంద్రం శాస్త్రవేత్తలు డాక్టర్ ఎ అనిల్‌రెడ్డి, డాక్టర్ జె.కె రేవంత్‌లు మాట్లాడారు. కార్యక్రమంలో కౌన్సిలర్ కాసర్ల శ్రీనివాస్, భారతీయ కిసాన్ సంఘ్ గ్రామ అధ్యక్షుడు బండారి శ్యాంరెడ్డి, కార్యదర్శి రాజేందర్ తదితరులున్నారు.

నాగిరెడ్డిపేట కళాశాలకు ఇద్దరు లెక్చరర్ల కేటాయింపు

నాగిరెడ్డిపేట(ఎల్లారెడ్డి) : నూతనంగా ప్రారంభించబడిన నాగిరెడ్డిపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలకు ఇద్దరు జూనియర్ లెక్చరర్లను కేటాయిస్తూ ఇంటర్ విద్య కమిషనర్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. హైదరాబాద్‌లోని మహబూబియా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మ్యాథ్స్ జూనియర్ లెక్చరర్‌గా విధులు నిర్వహిస్తున్న తాహెర సులానాను, మలక్‌పేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎకనామిక్స్ జూనియర్ లెక్చరర్‌గా విధులు నిర్వహిస్తున్న కృష్ణయ్యను నాగిరెడ్డిపేట జూనియర్ కళాశాలకు కేటాయించారు. ఈ మేరకు వారు నాగిరెడ్డిపేట జూనియర్ కళాశాలలో విధులు నిర్వహించనున్నారు.

మధ్యాహ్న భోజన ఏజెన్సీని నియమించాలి



బీబీపేట : మండల కేంద్రంలోని టీఎస్ఎస్ఆర్ ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో ఉన్నటువంటి మధ్యాహ్న బోజన ఏజెన్సీని రద్దు చేసి నూతన ఏజెన్సీని నియమించాలని కోరుతూ పాఠశాల చైర్మన్ స్రవంతి, విద్యార్థుల తల్లిదండ్రులు ఎంపీడీవో పూర్ణచంద్రోదయకుమార్, మండల ప్రత్యేకాధికారి సతీష్ యాదవ్‌లకు వినతి పత్రం అందజేశారు. పాఠశాలలో గత నెల 21న ఏజెన్సీని రద్దు చేయడానికి తీర్మాణం చేశామని, ఈనెల 15వ తేదీ లోపు కొత్త వారు ఎవరైనా ఉంటే కమిటీకి గానీ, పాఠశాలకు సంప్రదించాలన్నారు. ప్రస్తుతం ఉన్న వాళ్లు సరిగ్గా వంటలు చేయట్లేదన్నారు.

పిల్లలకు నాణ్యమైన భోజనం అందించాలి



బీబీపేట : చిన్నారులకు నాణ్యమైన పోషకాహారాలు అందించాలని మండల ప్రత్యేకాధికారి సతీష్ యాదవ్ అన్నారు. శుక్రవారం మండలంలోని ఉప్పర్‌పల్లి అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించిన ఆయన పిల్లలకు అందుతున్న సదుపాయాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం గ్రామంలో మురికి కాలువలు శుభ్రం చేయించారు. మరో మూడు రోజుల్లో మురికి కాలువలు గ్రామం మొత్తం శుభ్రం చేయించాలన్నారు. ఎంపీడీవో పూర్ణచంద్రోదయకుమార్, కార్యదర్శి, అంగన్‌వాడీ టీచర్ పాల్గొన్నారు.

పీహెచ్‌సీ తనిఖీ



సదాశివనగర్(ఎల్లారెడ్డి) : మండలంలోని ఉత్తునూర్ గ్రామంలోని పీహెచ్‌సీని శుక్రవారం జెడ్పీ సీఈవో చందర్ నాయక్ తనిఖీ చేశారు. ఆస్పత్రిలో వైద్యులు, సిబ్బంది రోగులకు అందుబాటులో ఉండడం లేదని గ్రహం వ్యక్తం చేస్తూ ఆస్పత్రి ఎదుట ఇటీవల నిరసన తెలిపారు. ఈ విషయంపై ఆయన విచారణ చేపట్టారు. సిబ్బంది పని తీరుపై అసంతృప్తిని వ్యక్తం చేశారు. సమయపాలన పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సంతోష్‌కుమార్, ఎంపీవో సురేందర్ రెడ్డి, కార్యదర్శి పాల్గొన్నారు.

పక్షులు, జంతువులను సంరక్షించాలి



కామారెడ్డి అర్బన్ : పర్యావరణ పరిరక్షణలో భాగంగా పక్షులు, జంతువులను సంరక్షించాలని కామారెడ్డి అటవీ క్షేత్ర అధికారి వి రమేశ్ అన్నారు. వన్యప్రాణి వారోత్సవాల సందర్భంగా శుక్రవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. భూమిపై ప్రతి జీవికి జీవించే హక్కు ఉందన్నారు. ప్రతి ఏడాది అక్టోబర్ మొదటి వారంలో వ్యాసరచన పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులతో పాటు అటవీ శాఖ సిబ్బంది ముబషీర్, శ్రీధర్, సలీం తదితరులున్నారు.

సంక్షిప్తం

చేపల పెంపకంపై అవగాహన



బాన్సువాడ : చేపల పెంపకంపై శుక్రవారం బీర్కూర్‌లో డీఆర్‌డీవో సురేందర్ అవగాహన కల్పించారు. మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో చేపల యూనిట్‌ను, కూరగాయలను, ఇంటిగ్రేటెడ్ ఫాంను ఆయన పరిశీలించారు. చేపల పెంపకం విధానం యూనిట్ సభ్యులకు వివరించారు. ఆయన వెంట ఎంపీడీవో భారతి,ఎల్‌డీఎం రవికాంత్, డీపీఎం రమేష్‌బాబు,యూబీఐ ఎఫ్‌వో రవి తదితరులు ఉన్నారు.

బీజేపీ నాయకుల సభ్యత్వ నమోదు

లింగంపేట(ఎల్లారెడ్డి) : మండలంలోని మెంగారంలో శుక్రవారం బీజేపీ నాయకులు సభ్యత్వ నమోదు కార్యక్రమం



చేపట్టారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర నాయకుడు పైడి ఎల్లారెడ్డి మాట్లాడారు. పార్టీ బలోపేతానికి కార్యకర్తలు కృషి చేయాలన్నారు. గ్రామ కమిటీ అధ్యక్షుడు కుమ్మరి అంజనేయులు, అన్వేశ్ తోట సాయిలు తదితరులున్నారు.

శాబ్దిపూర్‌లో గ్రామ సభ

కామారెడ్డి రూరల్ : కామారెడ్డి మండలం శాబ్దిపూర్ జీపీ కార్యాలయంలో గ్రామ ప్రత్యేకాధికారి, తహసీల్దార్ జనార్ధన్ అధ్యక్షతన గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో చేపట్టాల్సిన పనులను గుర్తించి ఆమోదించారు. ఈ కార్యక్రమంలో జీపీ కార్యదర్శి లింగం, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

అంబారిపేటలో ఉచిత వైద్య శిబిరం

దోమకొండ : మండలంలోని అంబారిపేట గ్రామంలో శుక్రవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. బీబీపేట ప్రభుత్వ మెడికల్ ఆఫీసర్ భానుప్రియ ఆధ్వర్యంలో ప్రజలకు పరీక్షలు నిర్వహించారు. సూపర్‌వైజర్ సత్యానంద్, ఎంఎల్‌హెచ్‌పీ విశాల్,ఏఎన్‌ఎంలు డేబోరా, వినోద్ ఉన్నారు.

అడవులపై అవగాహన పెంచుకోవాలి

నాగిరెడ్డిపేట(ఎల్లారెడ్డి) : విద్యార్థులు అడవులపై అవగాహన పెంచుకోవాలని నాగిరెడ్డిపేట ఫారెస్ట్ రేంజ్ అధికారి వాసుదేవ్ అన్నారు. 70వ వన్యప్రాణి సప్త కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండల కేంద్రంలోని కళాశాల విద్యార్థులకు మండలంలోని తాండూర్‌గేట్ వద్ద ప్లాంటేషన్‌లో అవగాహన కల్పించారు. ఫారెస్ట్ బీట్‌ఆఫీసర్లు లవన్‌గౌడ్, నవీన్, కళాశాల అధ్యాపకులు గణేష్ తదితరులు పాల్గొన్నారు.

సదాశివనగర్‌కు తరలిన నాయకులు

తాడ్వాయి(ఎల్లారెడ్డి) : మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు శుక్రవారం సదాశివనగర్ మండలం మల్లన్నగుట్ట వద్దకు తరలి వెళ్లారు. అశోక్‌రెడ్డి గార్డెన్‌లో ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్‌మోహన్ ఆధ్వర్యంలో నిర్వహించిన మార్కెట్ కమిటీ పాలక వర్గం సభ్యుల ప్రమాణ స్వీకారంలో పాల్గొన్నారు. పార్టీ మండల అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి ఉన్నారు.